స్వావలంబి కిసాన్ సంపన్న గ్రామము సమర్థ భారత్

# భారతీయ కిసాన్ సంఘ్
## తెలంగాణ

(రి.నెం. 134/1978)

ఇం. నెం. 2-1-174 & 175, ఫ్లాట్ నెం. జి-2, రాజ్ పుత్ రెసిడెన్సి, పాత రామాలయం రోడ్డు, నల్లకుంట,
హైదరాబాద్ - 500044 ఫోను : 92465 33243, email: bkstelanganastate@gmail.com

**అధ్యక్షులు**
జోగినపల్లి శ్రీరంగా రావు
ఫోన్ : 92465 33243
**ఉపాధ్యక్షులు**
పన్యాల వెంకట్ రెడ్డి
ఫోన్ : 94915 94055
ఉడుముల లావణ్య రెడ్డి
ఫోన్ : 92468 45501
గైని నాగేశ్వర్
ఫోన్ : 94413 16754
**ప్రధాన కార్యదర్శి**
ఆంబీర్ ఆనందరావు
ఫోన్ : 94924 75745
**కోశాధికారి**
లింగనోళ్ల మాణిక్ రెడ్డి
ఫోన్ : 98491 27346
**కార్యదర్శులు**
కొమిరెడ్డి అంజన్న
ఫోన్ : 94404 40870
చేపూరి విజయభాస్కర్ రావు
ఫోన్ : 79896 96579
సాదినేని రవీందర్
ఫోన్ : 79814 07540
బోరంపేట మల్లారెడ్డి
ఫోన్ : 96405 30678
**మహిళా ప్రముఖ్**
లింగనోళ్ల ప్రముఖ
ఫోన్ : 99591 65338
**కార్యవర్గ సభ్యులు**
డాక్టర్ ఏ వీరభద్ర రావు
ఫోన్ : 98859 21603
కౌకుంట్ల సురేందర్ రెడ్డి
ఫోన్ : 92486 50074
బండి కృష్ణారెడ్డి
ఫోన్ : 99499 59985
పొలనబోయిన మురళీధర్
ఫోన్ : 86390 55745
సరసాని భూమా రెడ్డి
ఫోన్ : 94908 72259
డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి
ఫోన్ : 99499 12610
పట్లోళ్ల కృష్ణారెడ్డి
ఫోన్ : 77026 13945
జాదవ్ దశరథ్
ఫోన్ : 8125162286
గడిగె గజేందర్ గౌడ్
ఫోన్ : 98661 51825
లొంకా వెంకట్ రెడ్డి
ఫోన్ : 94400 37785
విజ్జిని విజయ్ గోపాల్ రావు
ఫోన్ : 99483 50761
తాటిపాముల సత్యనారాయణ
ఫోన్ : 91776 41888
గుడిబండ వినోద్ కుమార్ రావు
ఫోన్ : 92465 38694
**సంఘటన మంత్రి**
మాదిరెడ్డి రాజిరెడ్డి
ఫోన్ : 98482 52628

To Date: 13-05-2026

శ్రీయుత గౌరవనీయులైన కార్యదర్శి
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి గారి ద్వారా
గౌరవ కమిషన్ చైర్మన్ గారికి మరియు
గౌరవ సభ్యులకు
నమస్కారములు తెలియజేస్తూ విన్నవించుకొనున్నది

**విషయం:** తెలంగాణ రాష్ట్ర రైతు డిస్కం పట్ల భారతీయ కిసాన్ సంఘ్ అభిప్రాయము సవినయంగా తెలియజేయుట గురించి.

మన రాష్ట్ర ప్రభుత్వం రైతు డిస్కం ఏర్పరిచినందుకు స్వాగతం తెలుపుతూ ధన్యవాదాలు కూడా తెలియజేసుకుంటున్నాము.

రైతులపై మరియు నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధతో ఎటువంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక డిస్కం ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర రైతాంగం తరపున భారతీయ కిసాన్ తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ చర్య ఆహార భద్రతకు మరియు ఆహార ధాన్యాల ధర పెరగకుండా ఉండడానికి మరియు మెజారిటీ ప్రజలు 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడిన వారికి సబ్సిడీ విద్యుత్ ద్వారా నీటిపారుదల కు తోడ్పడి ప్రజలందరికీ ఆహార ధాన్యాల ధర అందుబాటులో ఉండేటట్లుగా ఈ చర్య ఉపయోగపడుతుంది.

తెలంగాణ రాష్ట్ర దక్షిణ మండల విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మరియు ఉత్తర మండల విద్యుత్ డిస్టిబ్యూషన్ కంపెనీ లు సొంతంగా నిధులు సమకూర్చుకునేందుకు వారి పరిధిలో గృహ వాణిజ్య పరిశ్రమలు మరి ఇతర వినియోగదారులు అందరూ తమ తమ వాడకానికి తగ్గట్టుగా బిల్లులు చెల్లిస్తారు తద్వారా విద్యుత్ కొనుగోలు భారము మరియు నిర్వహణ భారము భరించడం జరుగుతుంది.

రైతు డిస్కం పూర్తిగా సేవాభావంతో ఆహార భద్రత మరియు ఉద్యోగ భద్రత కొరకు సామాజిక బాధ్యతగా పూర్తి బరువు బాధ్యతలను ప్రభుత్వం మోస్తూ ఉంది. దీనివల్ల ప్రత్యక్షంగా రైతులకు పరోక్షంగా ఆహార వినియోగించుకుని అందరికీ ఆ మేరకు ఆహార సబ్సిడీ వినియోగించుకున్నందున ఆ మేరకు ఆహార ధరలు తగ్గి రాష్ట్ర ప్రజల అందరికీ ఈ సబ్సిడీ అందుతుంది, అని తెలియజేయుటకు రాష్ట్ర పౌరునిగా గర్విస్తున్నాను.

రాష్ట్ర రైతాంగం కొరకు నిర్మించిన నీటి ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే మొత్తం విద్యుత్తు రైతు డిస్కం కు కేటాయించాలి రైతుల కొరకు రైతుల భూములలో కురిసిన వర్షాధారం గా రైతుల భూములలో నిర్మించిన నీటి ప్రాజెక్టులు రైతుల సొంతం కావున ఇట్టి విద్యుత్ ఉత్పత్తి మొత్తానికి యాజమాన్యపు హక్కులు రైతాంగానివి.

సోలార్ పవర్ రాష్ట్రం నుండి మరి ఇతర రాష్ట్రాల నుండి సరఫరా అవుతున్న విద్యుత్తు రైతుల భూముల గుండా హై టెన్షన్ లైన్ల ద్వారా సరఫరా జరుగుతున్న సందర్భంగా రైతాంగం తమ భూములను నష్టపోవడమే కాకుండా అట్టి లైన్ల కింద పలు రకాల పంటలను సేద్యం కూడా చేసుకోలేక పోతున్నారు. అట్టి భూమి అమ్ముకునేటప్పుడు దాని ధర కూడా చాలా ఇతర భూముల ధర కన్నా తక్కువగా ఉంటుంది. ఈ త్యాగం కూడా రైతులే చేస్తున్నారు కనుక రైతాంగానికి ఈ విద్యుత్తు పైన మొదటి హక్కు ఉంటుంది.

విద్యుత్తు ఉత్పత్తి కొరకు కానీ సరఫరా కొరకు కానీ రైతులు భూముల త్యాగం చేసినందున రైతులకు సామాజిక బాధ్యతగా ఉచితంగా కరెంటు ఇవ్వాల్సిన అవసరం బాధ్యత ప్రభుత్వం పైన ఉంది అట్టి బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తిస్తుంది కూడా దానికి మేము ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాము.

విద్యుత్ వినియోగము అత్యధికంగా ఉన్న సమయాల్లో అంటే పీక్ అవర్స్ లో రాష్ట్ర రైతాంగానికి విద్యుత్ సరఫరా జరగడం లేదు. ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేసిన విద్యుత్తును రైతాంగం వాడుకోవడం లేదు. కావున రైతులకు, సరఫరా చేసే విద్యుత్తు ధర రాష్ట్రంలో మిగతా వినియోగదారుల కు కట్టినట్లుగా పవర్ పర్చేస్ కాస్ట్ యావరేజ్ కట్టాల్సిన అవసరం లేదు. కనుక ప్రభుత్వం హైడల్ పవర్ మరియు తక్కువ ధరకు వచ్చే సోలార్ పవర్ కాస్ట్ ను మాత్రమే లెక్క తీసుకొని పవర్ పర్చేస్ కాస్ట్ ను లెక్కించాలి దానికి అనుగుణంగా చెల్లింపులు చేయాలి.

గతంలో క్రాస్ సబ్సిడీ అందుబాటులో ఉండేది ప్రస్తుతం ఆ సౌకర్యం కోల్పోయే అవకాశం కూడా ఉంది కావున తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న మరియు ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును ఈ రైతు డిస్కంకు కేటాయించాలి.

రైతు డిస్కం లో సేవలు అందించడానికి సిబ్బందికి ప్రమోషన్ లాంటి తాయిలాలు ప్రకటించి చేర్చుకోవాలని ఆలోచన చేస్తున్నారని తెలిసింది. ఇది చాలా బాధాకరం. అన్నం పెట్టే రైతుకు వేతనం తీసుకుని సేవ చేయడానికి కూడా సిద్ధం కానీ సిబ్బంది ఉన్నారని మేము భావించడం లేదు వారు తాయిలాలు కోరుకుంటారని అనుకోవడం లేదు. ఈ అనుమానం ఎందుకు వచ్చిందో మేనేజ్మెంట్ కు మాకు అర్థం కావడం లేదు.

రాష్ట్రంలో నిరుద్యోగులు అయిన యువకులు ఎంతోమంది ఉన్నారు ప్రభుత్వ వేతనాలకు వారు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డిస్కంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చినంత వేతనాలు ఇవ్వకున్నా పని చేయడానికి వేలాది మంది యువత సిద్ధంగా ఉన్నారు. తక్కువ ఖర్చుతో వారిని ఉపయోగించుకొని డిస్కం ఎక్కువ నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా నిర్వహన చేయవచ్చును.

పెరుగుతున్న వినియోగం అన్ని రంగాలలో ఉన్నది కావున ప్రస్తుతం ఉన్న ఉద్యోగులను ప్రస్తుతం ఉన్న డిస్కములలో సర్దుబాటు చేసి అనుభవం కొరకు కొంతమందిని సేవాభావం కలవారిని తీసుకొని, కొత్త సిబ్బందిని నియమించుకొని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇచ్చి పనిచేయించుకోవచ్చును. ఎంతోమంది కొత్తవారికి ఉద్యోగాలు ఇచ్చిన కీర్తి కూడా ప్రభుత్వానికి వస్తుంది. డిస్కంలో ప్రస్తుతం పనిచేస్తున్న వారి వేతనాలు చాలా ఎక్కువ. ఒకరి వేతనంతో కనీసం ముగ్గురిని నియమించుకునే అవకాశం ఉంది. కావున ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తులో నిర్వహణ భారం పెరగకుండా సరైన చర్యలు తీసుకుంటారని తమరిని కోరుచున్నాము.

రైతు డిస్కంలో చేరడానికి ఉద్యోగస్తులు ఇబ్బంది పడుతున్నారు అంటే, ప్రభుత్వం పైన విశ్వాసం లేకపోవడం లేక వారు పని చేసే చోట అదనపు ఆదాయానికి అవకాశం ఉండటమా అనే అనుమానం ప్రజలకు వస్తుంది. దీనిని నివృత్తి చేయాల్సిన బాధ్యత గౌరవ కమిషన్ పైన మరియు ప్రభుత్వం పైన ఉంది.

సమయానుకూలంగా గౌరవ కమిషన్ కు మరియు నూతనంగా ఏర్పాటైన రైతు డిస్కం నిర్వహణ బాధ్యులకు మరియు ప్రభుత్వానికి తగిన సలహాలు సూచనలు ఇస్తూ వారి సేవలు పొందడానికి రాష్ట్ర రైతాంగం, మరియు భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లవేళలా వాస్తవిక మరియు అనుకూల దృక్పథంతోని పనిచేయడానికి సిద్ధంగా ఉన్నదని సవినయంగా తెలియజేసుకుంటున్నాము.

ధన్యవాదములు.

| అఖిలభారత విద్యుత్ ప్రముఖ | అధ్యక్షులు తెలంగాణ | ప్రధాన కార్యదర్శి తెలంగాణ |
|---|---|---|
| ముదుగంటి శ్రీధర్ రెడ్డి | జోగినపల్లి శ్రీరంగ రావు | అంబీర్ ఆనంద రావు |

**భారతీయ కిసాన్ సంఘ్**